ఎస్పీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవరం నియామకం



పి.లక్ష్మీ వినోద

ఫతేనగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ ఎస్పీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం కొలువు దీరింది. సీక్రెట్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా అధ్యక్షుడిని ఎన్నిక చేసుకున్న కాలనీ వాసులు కార్యవర్గ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా గిడిగంటి కార్తీక్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా సీహెచ్ ఆండాలు, ఎం. సురేశ్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీగా పి. లక్ష్మీవినోద, కోశాధికారిగా ఈ. రాములు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా పి. కృష్ణారావు, డీటీ రామేశ్వర్‌రెడ్డి, డి. సూర్యనారాయణ, బి. వసంత, కేవీకే చంద్రశేఖర్ నియమితులయ్యారు.

కాలనీవాసుల సంక్షేమానికి కృషి



కార్తీక్‌ను సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్

కూకట్‌పల్లి, జనవరి, 16 (ఆంధ్రజ్యోతి): సర్దార్ పటేల్ నగర్ కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ అన్నారు. ఎస్పీనగర్ కాలనీ సంక్షేమ సంఘానికి అతి పిన్న వయస్సులోనే అధ్యక్షుడిగా ఎన్నికైన కార్తీక్‌ను ఆయన అభినందించారు. సర్దార్‌పటేల్ నగర్ కాలనీవాసుల నమ్మకాని వమ్ము చేయకుండా వారి సంక్షేమానికి పాటుపడాలని నూతన అధ్యక్షుడిగా ఆయన సూచించారు. అనంతరం కార్తీక్‌కు శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు జ్యోతిగౌడ్, బీఆర్ఎస్(వి) అధ్యక్షుడు అక్షయ్, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

శక్తినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చిరంజీవిరెడ్డి

మూసాపేట డివిజన్ పరిధిలోని శక్తినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆర్. చిరంజీవిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సాయికృష్ణ, కోశాధికారిగా పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా అప్పారావు, శ్రీరామ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా రమేశ్, రాజశేఖర్‌రెడ్డిలను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

కనకదుర్గ ఆలయంలో అయ్యప్ప పూజలు



ఇరుముడితో శబరిమలకు బయలుదేరిన స్వాములు

ఫతేనగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డు జవహర్ కాలనీ కనకదుర్గా, శీతలాదేవి కాళికాదేవి ఆలయంలో అయ్యప్ప పూజలు ఘనంగా జరిగాయి. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు ఆలయ అర్చకుడు దోర్బల కాశీనాథశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టుకుని అయ్యప్ప దర్శనం కోసం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. పూజలకు హాజరైన అయ్యప్ప భక్తుల కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దర్శనం కోసం శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు గురువారం అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి ఎలిజాల యాదగిరి నేతృత్వంలో నిర్వహించిన ఈ పూజల్లో బాలానగర్ సీఐ నర్సింహరాజు, అడ్మిన్ ఎస్ఐ రామ్‌నారాయణ్ తదితతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి యాదగిరి మాట్లాడుతూ, అయ్యప్ప భక్తులంతా కలిసి 39వ శబరి యాత్రకు బయలు దేరి వెళ్తున్నారని అన్నారు.



అయ్యప్ప పూజలో పాల్గొన్న బాలానగర్ సీఐ నర్సింహరాజు, ఎస్ఐ

నూతన అధ్యక్షుడిని కలిసిన బీజేపీ నాయకులు



నూతన అధ్యక్షుడు డాక్టర్ కిరణ్‌తో డివిజన్ బీజేపీ నాయకులు

బాలానగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ కిరణ్‌ను ఆయన నివాసంలో బాలానగర్ బీజేపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతతో సత్కరించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు రమేష్ డివిజన్ ఎస్టీ మోర్చా మహిళా అధ్యక్షురాలు రూప, నాయకులు లక్ష్మణ్, నర్సింగ్, దశరథ్, కాళిదాస్, సుజాత పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు



అన్నదానంలో పాల్గొన్న సాయి భక్తులు

బాలానగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ సాయినగర్‌లోని సాయినాగేంద్ర ఆలయంలోని సాయిబాబాకు భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అంబటి సునీల్‌కుమార్ పర్యవేక్షణలో స్వామి వారికి ఘనంగా పూజలు జరిగాయి. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు.

బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఓల్డుబోయినపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సేవలు ప్రజలకు ఎంతో దోహద పడుతున్నాయని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌కు చెందిన బ్రహ్మకుమారీ సంస్థ వారు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కార్పొరేటర్ గురువారం తన నివాసంలో ఆవిష్కరించి బ్రహ్మకుమారీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



బ్రహ్మకుమారీస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహ్మాయాదవ్

హౌసింగ్‌బోర్డు స్థలాలు అమ్మకానికి..!

- కేపీహెచ్‌బీలో గజం రూ.1.25 లక్షలా ?
- నోటిఫికేషన్ జారీతో ఉలిక్కిపడ్డ కేపీహెచ్‌బీ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్‌బోర్డు స్థలాలను అమ్మేస్తున్నారు. కొన్నేళ్లుగా స్థలాలను అమ్ముకొని సొమ్ము చేసుకునేందుకు బోర్డు అధికారులు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ వెస్ట్రన్, నార్త్ డివిజన్ల పరిధిలో కోర్ సిటీగా ఉన్న కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ ప్రాంతాల్లో ఉన్న స్థలాలను వేలం వేయడానికి ఈనెల 10న పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. ఆయా కాలనీల అవసరాల నిమిత్తం ఉపయోగపడతాయని ఆశిస్తున్న వారి వినతులు ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా వాటిని కూడా వేలం జాబితాలో చేర్చడంతో కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్ అసోసియేషన్ సభ్యులు, టెంపుల్ బస్టాప్‌లోని చైతన్య భారతి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు అధికారుల తీరుపై ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నెల 24న వేలం

హౌసింగ్‌బోర్డు అధికారులు గజం రూ.1.25 లక్షలు అని వేలంలో చేర్చారు. దీంతో ప్రైవేటు వ్యక్తులు గజం ఎంతకు అమ్ముతారో అని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం కేపీహెచ్‌బీలో ప్రభుత్వ ధర గజం రూ.26,900 ఉండగా.. రిజిస్ట్రేషన్ కూడా 7.5 శాతం చొప్పున చేస్తున్నారు. తాజాగా మార్కెట్ విలువను పరిగణలోకి తీసుకున్న హౌసింగ్‌బోర్డు.. ప్రభుత్వానికి అంతా కూడా మనీ ట్రాన్స్‌ఫర్ చేయాలి. అంటే రిజిస్ట్రేషన్ కూడా గవర్నమెంట్ విలువ కాకుండా మార్కెట్ విలువకు చేస్తారు. దీంతో నగదు చేతిలో ఉన్నా ప్రయోజనం ఉండదు.. అంతా వైట్ ఉంటేనే వేలంలో ఆయా స్థలాలను దక్కించుకోవచ్చు. ఐటీ నోటీసులు రాకుండా వ్యాపారం చేసే వారు తప్ప ఈ వేలంలో పాల్గొనడం అంత ఈజీ కాదంటున్నారు. కమర్షియల్ స్థలాల కోసం చూస్తున్న వారు మాత్రం రూ.1.75 లక్షల నుంచి రూ.2లక్షలకుపైగానే వేలంలో పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈనెల 24న కేపీహెచ్‌బీ హౌసింగ్‌బోర్డు ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి వేలం నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు.

జీవో నంబర్-6 పరిస్థితి ఏంటి?

ఏ మాత్రం మానవతా దృక్పథంతో ఆలోచించకుండా సొమ్ము చేసుకునేందుకు హౌసింగ్‌బోర్డు అధికారులు వేలం వేస్తున్నారని కేపీహెచ్‌బీ వాసులు అంటున్నారు. 2011లో జీవో నంబర్-6 తీసుకొచ్చారు. క్లాస్-1 ప్రకారం.. ఇప్పటికే అక్కడ ఉన్న ఇల్లు, వాణిజ్య, వ్యాపారం చేసుకుంటున్న వారికే ఇవ్వాలని ఉంది. కానీ క్లాస్-2, 3 మాత్రం ఆయా స్థలాలకు రోడ్లు, ఇతరత్రా రాకపోకలకు సౌకర్యం ఉంటే మాత్రం బయటి వ్యక్తులకు ఓపెన్ యాక్షన్ ద్వారా అమ్ముకోవచ్చనే అంశం చేర్చారు. దీన్నే ఆసరాగా చూపి తాజాగా వెస్ట్రన్, నార్త్ డివిజన్ల పరిధిలో 31 చోట్ల ఖాళీ స్థలాలను ఓపెన్ యాక్షన్ ద్వారా అమ్మకానికి పెట్టారు.



శిలాఫలకం స్థలాన్ని అమ్మడానికి వీల్లేదు



స్థానిక అవరాల నిమిత్తం వినియోగించుకోవాల్సిన స్థలాన్ని హౌసింగ్‌బోర్డు అధికారులు అమ్మకానికి పెట్టడం దారుణం. అప్పట్లో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి కె.విజయరామారావు ఏడు, తొమ్మిదో ఫేజ్ నివాసాలకు తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన శిలాఫలకం ధ్వంసం చేస్తామంటే ఎలా? అక్కడ ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదు. ట్రాఫిక్ కూడలి కావడంతో ఆ స్థలాన్ని భవిష్యత్తు అవసరాల నిమిత్తం వదిలిపెట్టాం. వేలం పాటలో ఆ స్థలంపోకుండా పోరాటం చేస్తాం.

-మందడి శ్రీనివాసరావు, కార్పొరేటర్, కేపీహెచ్‌బీ

వేలంలో ఎవరైనా పాల్గొనవచ్చు



హౌసింగ్‌బోర్డు వైస్ చైర్మన్ ఆదేశాల మేరకు బోర్డు స్థలాలను రక్షించేందుకు ఇటీవల ఖాళీ స్థలాలకు ప్రహరీ నిర్మించాం. తాజాగా కొన్నింటిని అమ్మకానికి పెట్టాం. బోర్డు నిర్ణయించిన ధరకు మించి ఎవరైనా వస్తే వారికి ఆ స్థలాలను అప్పగిస్తాం. తక్షణమే రిజిస్ట్రేషన్ కూడా చేస్తాం. వేలంలో దక్కించుకున్న స్థలాలకు ఎలాంటి సమస్య ఉండదు. హౌసింగ్‌బోర్డు స్థలం వచ్చిందంటే భవిష్యత్తులో గృహ, వాణిజ్య, వ్యాపార సముదాయాలకు జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అనుమతులు త్వరగా వస్తాయని గుర్తించాలి.

-కిరణ్‌బాబు, ఈఈ, వెస్ట్రన్ డివిజన్

రేషన్ కార్డుల సర్వే షురూ

- కూకట్‌పల్లి జెడ్సీ పర్యవేక్షణలో మొదలు
- డివిజన్లలో జీహెచ్‌ఎంసీ ఏఈల నేతృత్వంలో సర్వే నిర్వహణ

బాలానగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ సివిల్ సప్లై పరిధిలోని కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల పరిధిలో రేషన్ కార్డుల సర్వే గురువారం నుంచి మొదలైంది. సర్వే బాధ్యలను జీహెచ్‌ఎంసీకి అప్పగించడంతో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్ పర్యవేక్షణలో సర్వేను ప్రారంభించారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజుల. రామారం సర్కిళ్లకు చెందిన డిప్యూటీ కమిషనర్లు నాలుగు బృందాలుగా ఏర్పడి 19 డివిజన్లలో రేషన్ కార్డుల సర్వేను పర్యవేక్షిస్తున్నారు. డివిజన్ లో సర్వే పనులను జీహెచ్‌ఎంసీ ఏఈలు, మరికొంత మంది సిబ్బందితో కలిసి మొదలు పెట్టారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఏఈ ఆశాగ్రేస్ నేతృత్వంలో సర్వే మొదలైంది. మొత్తం 430 ఇళ్లను సర్వే చేయాల్సి ఉండగా, గురువారం అంజయ్యనగర్‌లో 23 ఇళ్ల సర్వేను పూర్తి చేశారు. బాలానగర్ డివిజన్‌లో శానిటేషన్ జవాన్ నర్సింగ్‌రావు, కవిత సర్వే పనులు చేపట్టారు. బాలానగర్ డివిజన్‌లో మొత్తం 360 ఇళ్లకు సంబంధించి రేషన్ కార్డుల సర్వే నిర్వహించాల్సి ఉండగా, గురువారం 30 ఇళ్ల సర్వేను పూర్తి చేశారు. ఫతేనగర్ డివిజన్‌లో 170 ఇళ్ల సర్వే చేయాల్సి ఉండగా, డివిజన్ ఏఈ పి.రాధాకృష్ణ నేతృత్వంలో సిబ్బంది గురువారం 28 ఇళ్ల సర్వేను పూర్తి చేశారు.



ఓల్డుబోయినపల్లి అంజయ్యనగర్‌లోని ఓ ఇంట్లో రేషన్ కార్డుల సర్వే చేస్తున్న డివిజన్ ఏఈ ఆశాగ్రేస్

ట్రాఫిక్ నిబంధనలపై కరపత్రాలు



రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా గురువారం కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో జానయ్య, ఎస్సై మాధవరెడ్డి ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ చౌరస్తా, నెక్సస్ మాల్ చౌరస్తాల్లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. డ్రింక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు, హెల్మెట్, లైసెన్స్, సిగ్నల్ జంప్ గురించి నెక్సస్ మాల్ సిబ్బందితో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

ఏఐసీసీ కార్యాలయం ప్రారంభం



న్యూఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ మోయిజ్ పాల్గొన్నారు. తెలంగాణ నేతలకు ఢిల్లీలో అపూర్వ స్వాగతం లభించిందన్నారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఢిల్లీ పెద్దలు సూచించినట్లు పేర్కొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం: రూ.10లక్షల ఆస్తినష్టం

హైదర్‌నగర్,జనవరి16(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలు, హోటల్‌లో ఫర్నిచర్ దగ్ధమయ్యాయి. కూకట్‌పల్లి ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... గురువారం వేకువజామున కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలోని కంచుకోట రెస్టారెంట్‌లో కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. హోటల్‌లో మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకుని ఫైర్ ఇంజన్‌సాయంతో మంటలు ఆర్పివేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో హోటల్ సిబ్బంది కొందరు హోటల్‌లోపల నిద్రిస్తున్నారు. అగ్నిప్రమాదం జరగగానే వారు బయటకు పరుగులు తీశారు. మంటలు సిలిండర్లకు అంటుకోకముందే ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఫర్నిచర్, రెండు ద్విచక్ర వాహనాలు కాలిబూడిదయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.10లక్షల మేర ఆస్తినష్టం జరిగిందని హోటల్ యజమాని తెలిపారు.



హోటల్‌లో తగలబడుతున్న ఫర్నిచర్, ద్విచక్రవాహనం

ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో బండి రమేష్, సత్యం శ్రీరంగం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) :బాలాజీనగర్ వివేక్‌నగర్‌లోని ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయ నూతన కమిటీ గురువారం ప్రమాణ స్వీకారం చేసింది.చైర్మన్‌గా గొట్టి ముక్కల నాగేశ్వరరావు, కమిటీ సభ్యులుగా సురువు వెంకటరావు, గంట విద్యాసాగర్, రంగా భాస్కర్ గౌడ్, కృష్ణ, ఎంబరి శ్రీకాంత్ ముదిరాజ్, శారదా శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

బ్రౌన్ షుగర్ అమ్ముతున్న ముగ్గురు యువకుల అరెస్టు

హైదర్‌నగర్,జనవరి16(ఆంధ్రజ్యోతి): నిషేధిత బ్రౌన్‌షుగర్‌ను అమ్మేందుకు ప్రయత్నిస్తున్న ముగ్గురు యువకులను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టుచేశారు. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు వివరాల ప్రకారం... కలాలి నాని(25), కుర్వ ప్రకాశ్(30), గాండ్ల నవీన్ కుమార్(30) ఈజీగా డబ్బులు సంపాదించేందుకు డ్రగ్స్ అమ్మాలని పథకం వేసుకున్నారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు కూకట్‌పల్లి ఎల్లమ్మబండకు చెందిన వరుణ్(24) అనే యువకుడి వద్ద నుండి రూ.14,000 చెల్లించి 2గ్రాముల బ్రౌన్‌షుగర్ కొనుగోలు చేశారు. దాన్ని ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నారు. బుధవారం సాయంత్రం 6.30గంటలకు కేపీహెచ్‌బీ కాలనీ విశ్వనాథ్ థియేటర్ వద్ద దానిని అమ్మేందుకు ప్రయత్నించారు. తెలుసుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు నాని, ప్రకాష్, నవీన్‌ను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి బ్రౌన్ షుగర్ పాకెట్‌ను, ద్విచక్ర వాహనం, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసులు అదుపులో నిందితులు

పట్టపగలే వీధి దీపాల వెలుగులు!

- పట్టించుకోని విద్యుత్ అధికారులు



సంగీతనగర్‌లో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

కూకట్‌పల్లి, జనవరి, 15 (ఆంధ్రజ్యోతి): ఒకట్రెండు కాదు.. కాలనీలో ఉన్న వీధి దీపాలన్నీ పట్టపగలే వెలుగులు విరజిమ్ముతున్నాయి. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని డయర్‌బస్తీ సంగీతనగర్‌లో గురువారం మిట్ట మధ్యాహ్నం కూడా విద్యుత్ స్తంబాలకు ఉన్న వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ఒకవైపు విద్యుత్ ఆదా చేయాలని చెప్తుతుంటే.. పలు కాలనీల్లో ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతుండటం శోచనీయం. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని బస్తీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా పట్టపగలు వీధి దీపాలు వెలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంగీత నగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

జంట సర్కిళ్ల పరిధిలో రేషన్ కార్డుల సర్వే ప్రారంభం



కూకట్‌పల్లి సర్కిల్‌లో సర్వే చేస్తున్న జీహెచ్‌ఎంసీ ఉద్యోగి

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో రేషన్ కార్డుల సర్వే గురువారం ప్రారంభమయింది. పౌర సరఫరా శాఖ అధికారులు ఇచ్చిన జాబితా ప్రకారం కూకట్‌పల్లిలో 2,455 దరఖాస్తులకు గాను 157, మూసాపేట్‌లో 1,157 దరఖాస్తులకు గాను 15 టీమ్స్ పాల్గొని 247 పూర్తిచేసినట్లు డిప్యూటీ కమిషనర్లు బండి గంగాధర్, భారతి వంశీకృష్ణ తెలిపారు.



విజయవాడ అమ్మవారి దర్శనం

విజయవాడ దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

-హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)



కనకదుర్గ అమ్మవారికి పూజలు

విజయవాడ దుర్గమల్లేశ్వరస్వామి ఆలయంలో కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

-హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)


నిలిచిన నాలా పనులు


పాఠశాల పక్కనే వదిలేసిన పైపులు

నిర్లక్ష్యంతో నిలిచిన పనులు!

● గత ఏడాదిలో పనులకు శంకుస్థాపన

పేట్‌బషీరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : అధికారుల నిర్లక్ష్యం కారణంగా సంవత్సరాల తరబడి నిలిచిపోయిన నాలా పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారాయి. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గురుమూర్తినగర్‌లో ఇంటి నంబరు 20-93 నుంచి టెట్రో టూలింగ్ సిస్టమ్స్ గిరినగర్ మండల్ ప్రజా పరిషత్ పాఠశాలల వద్ద వర్షపు నీరు నిలువ ఉండకుండా జూలై 2023లో రూ. 90లక్షలతో జీహెచ్ఎంసీ నిధులతో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు శంకుస్థాపన చేశారు. పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ సెప్టెంబరు పనులకు శ్రీకారం చుట్టాడు. స్థానికంగా ఉన్న పోచమ్మగుడిని ఆనుకొని టెట్రో టూలింగ్ సిస్టమ్ పరిశ్రమ వరకు రోడ్డు పక్కనే గుంతలు తీసి, అక్కడ స్లాబ్‌లు వేశారు. అయితే నవంబరులో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడడంతో పనులకు బ్రేక్‌లు పడ్డాయి. కొత్త ప్రభుత్వం కొలువు తీరి ఏడాది అవుతున్నా పనులను మాత్రం నేటికి పూర్తిచేయడం లేదు. అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులు పూర్తి చేయించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో కాంట్రాక్టర్లకు ఆడిందే ఆట, పాడిందే పాట అన్న చందంగా తయారైంది. స్లాబ్‌ను పూర్తి చేయకపోవడంతో అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పాఠశాల వద్ద బాక్స్ డ్రెయిన్ పనులు ఇంకా రూపకల్పన దాల్చలేదు. ఈ పనుల కోసం తెచ్చిన పైపులను ప్రధాన రహదారిలో వేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిలిచిపోయిన బాక్స్ డ్రెయిన్ పైపులైన్ పనులను పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్త రేషన్‌కార్డుల సర్వే ప్రారంభం

● సర్వేకు 17 టీంల ఏర్పాటు

● ఈ నెల 20 వరకు పూర్తి

కుత్బుల్లాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇంటింటికి తిరిగి నివాసితుల వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కొత్తగా రేషన్‌కార్డుల కోసం గాజులరామారం సర్కిల్ పరిధిలో 8,943 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా సివిల్ సప్లయ్ అధికారులు నిర్వహించిన ర్యాండమైజేషన్‌లో 4,471 మందికి సంబంధించిన దరఖాస్తులు సరైనవిగా గుర్తించారని అధికారులు తెలుపుతున్నారు. ఎక్కువ వ్యవసాయ భూములు, ఆదాయ పన్నులు కట్టేవారు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్లున్న వారిని వడబోయగా 4,471 మంది దరఖాస్తులు సరైనవని తేలింది. అయితే రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలతో పాటు వారికున్న భూములు, వాహనాలు, ఇతరాత్ర వివరాలను సేకరించేందుకు ఉన్నతాధికారుల సూచనతో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సర్వే ప్రారంభించారు. ఈ నెల 20వ తేదీ వరకు సర్వేను పూర్తిచేసి ఉన్నతాధికారులకు పంపిస్తే సేకరించిన వివరాలను పరిశీలిస్తారు. 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వార్డు కార్యాలయాల వద్ద నిర్వహించే గ్రామసభలో పేర్లను ఎంపిక చేస్తారు. ఈ నెల 26వ తేదీ వరకు తుది జాబితాను విడుదల చేసి అర్హులకు కార్డులను అందజేయనున్నారు.


భగత్‌సింగ్‌నగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న డీసీ మల్లారెడ్డి

17 బృందాలుగా..

గాజులరామారం డివిజన్‌లో 1657, జగద్గిరిగుట్ట డివిజన్‌లో 1172, చింతల్ డివిజన్‌లో 530, సూరారం డివిజన్‌లో 1112 మొత్తం 4471 దరఖాస్తులను సర్వే చేసేందుకు 17 మంది టీంలు నియమించారు. సుమారుగా ఒక్కొక్కరికి 250 నుంచి 260 వరకు దరఖాస్తులను అందజేయగా సర్వేను ప్రారంభించారు.

అర్హతలు..

2014లో గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖలు ఏయే కుటుంబాలు బడుగు, బలహీన వర్గాలుగా ప్రకటించారో అదే ప్రామాణికంగా ఈ అర్హతలను నిర్ణయించినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో ఒక కుటుంబ పెద్ద రూ.1.5 లక్షలకు, పట్టణ ప్రాంతాల్లోని కుటుంబ పెద్దకు రూ.2 లక్షల లోపు ఆదాయం ఉండాలనే నిబంధనలను ప్రాతిపదికగా తీసుకున్నారు. రైతుల్లో 3.5 ఎకరాల మాగాణి భూమి, 7.5 ఎకరాల మెట్ట భూమి ఉంటే అనర్హులనే నిబంధనలను పాటిస్తున్నారు. నగరంలో రెండు పడక గదులున్నప్పటికీ అనర్హులేనని డీసీ మల్లారెడ్డి తెలిపారు. ఇల్లు సొంతమా, అద్దెకు ఉంటున్నారా అని అడుగుతున్నారు. ఈ సర్వేలో ఏమైనా సందేహాలుంటే రిమార్కుల కాలంలో పూర్తిచేసి పంపితే ఉన్నతాధికారులు మరోసారి సమగ్ర విచారణ జరిపి అర్హులను గుర్తిస్తారు.

ప్రత్యేక ప్రణాళికతో..



సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల సర్వేను ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ప్రారంభించాం. గడువులోపే పూర్తి చేసేందుకు 17 టీంలను ఏర్పాటు చేశాం. ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హులను గుర్తించి కార్డులను అందజేసేందుకు కృషి చేస్తున్నాం.

- మల్లారెడ్డి, ఉప కమిషనర్, గాజులరామారం


లబ్ధిదారుల వివరాలను తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీహరి

దుండిగల్‌లో..

దుండిగల్ మున్సిపాలిటీలో 27 వార్డులకు గానూ 849 రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. గురువారం వాటిపై పూర్తి సర్వే నిర్వహించడానికి 27 వార్డుల్లో, 27 మంది సిబ్బంది సర్వేను కొనసాగిస్తున్నారు. ఈ సర్వేను నలుగురు సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. ఈ పర్యవేక్షణపై కమిషనర్ సత్యనారాయణ కూడా అక్కడక్కడ పరిశీలన కోసం వెళుతున్నారు. వాస్తవంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండతస్తుల భవనం ఇప్పటికే ఉంటే రేషన్‌కార్డు వర్తించదు. ఊరిలో ఇల్లు, భూములు ఉన్నా వర్తించదు. రేషన్ కార్డు ఉండాలంటే సంవత్సరానికి రూ.2 లక్షల ఆదాయం ఉండాలనే నిబంధనను విధించారు. రూ. 2లక్షలు దాటితే కార్డు రద్దవుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు అనర్హులు. ఇంట్లో కారు, ఫ్రిజ్, ఎల్ఈడీ టీవీ వంటివి ఉన్నా అనర్హులుగా పరిగణిస్తారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారు ప్రభుత్వ పథకాలకు అనర్హులు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా గుర్తింపుకార్డు ఉండాలి. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వే నిబంధనలు చూస్తే, 100లో 20 శాతం కార్డులు వస్తాయా లేదా అనే అనుమానాలు వస్తున్నాయి. దరఖాస్తు పరిశీలన అనంతరం ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో ప్రజల ముందే రేషన్‌కార్డుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కమిషనర్ సత్యనారాయణ వెల్లడించారు.


డీపోచంపల్లిలో రేషన్ కార్డుల దరఖాస్తులను పరిశీలిస్తున్న కమిషనర్ సత్యనారాయణ

కొంపల్లిలో

కొంపల్లి మున్సిపాలిటీలో రేషన్ కార్డుల సర్వే గురువారం నుంచి ప్రారంభమైంది. ఈ సర్వేలో 18 వార్డులకు గాను 350 దరఖాస్తులు పరిశీలన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 18 వార్డుల్లో 18 టీంలను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరుగుతూ దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. మున్సిపల్‌లో గ్రూప్-4 ఉద్యోగుల ద్వారా సర్వేను నిర్వహిస్తున్నారు. సర్వే అనంతరం వార్డు కమిటీలో పెట్టనున్నట్లు సమాచారం.

వృథాగా స్వచ్ఛ టాయిలెట్స్


కైసర్‌నగర్‌లో ప్రభుత్వ పాఠశాల ముందు వృథాగా స్వచ్ఛ టాయిలెట్స్

గాజులరామారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం లక్షల రూపాయాలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లు, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో నిర్మించిన స్వచ్ఛ టాయిలెట్స్ అధ్వానంగా మారాయి. గాజులరామారం డివిజన్‌లోని దేవేందర్‌నగర్, కైసర్‌నగర్, గాజులరామారంలలో ఉన్న ఈ టాయిలెట్స్ సరైన నిర్వహణ లేక అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి.

స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా లక్షల రూపాయాలతో వీటిని నిర్మించినా, ఏం ప్రయోజనం అని స్థానికులు తెలుపుతున్నారు. వాటిపై ఏర్పాటు చేసిన వాటర్‌ట్యాంక్, నల్లాలు, వాష్ బేసిన్లు దొంగల పాలయ్యాయి. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


గాజులరామారంలో వృథాగా స్వచ్ఛ టాయిలెట్స్

తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి అరుణకుమారి ఎంపిక

ఎర్రగడ్డ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డకు చెందిన ప్రముఖ కవయిత్రి, సాహితీవేత్త మండపాక అరుణకుమారి తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మండపాక అరుణకుమారి తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణకు నిరంతరాయంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పొయెట్రీ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. ఈనెల 21న విజయవాడలోని శ్రీ కవిత పూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేస్తామని కత్తిమండ ప్రతాప్ తెలిపారు. తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కె. రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలకు అరుణకుమారి కృతజ్ఞతలు తెలిపారు.


అమ్మవారి దేవాలయం

నేటినుంచి గాజులరామారంలో చిత్తారమ్మదేవి జాతర

షాపూర్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం శ్రీచిత్తారమ్మ దేవి జాతర శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.

ఈ సంవత్సరం స్వర్ణోత్సవాల జాతర నిర్వహిస్తున్నామని, అందువల్ల ఈ జాతరకు ప్రత్యేకత సంతరించుకొన్నట్లు తెలిపారు. జాతర తొలిరోజు ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యవచనం, పంచగవ్యప్రాశన, దీక్షధారణ, మంటపారాధన, అగ్నిప్రతిష్ఠాపన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



నివాళులు

కేంద్ర మాజీమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు జయపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన స్మారక కేంద్రం వద్ద ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేము నరేందర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డిలతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి నివాళులు అర్పించారు.

- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సొంతూర్లకు వెళ్లిన ప్రజలు తిరిగి నగర బాట పట్టారు. గురువారం గౌతమి, విశాఖ, గరీబ్‌రథ్, సింహపురి ఎక్స్‌ప్రెస్‌లతోపాటు ఇతర రైళ్లల్లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు.

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి)

రాజీవ్ గృహకల్ప 31, 32 డివిజన్లలో ఏకరువు పెడుతున్న సమస్యలు

దుండిగల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప కాలనీలో అస్తవ్యస్తంగా రోడ్లు, ఎక్కడ పడితే అక్కడ చెత్త, పూర్తిస్థాయిలో అందని తాగు నీరు, వీటన్నింటికి తోడు దోమల బెడద వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సమస్యలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రనాయక్‌తో పాటు కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలోని 31, 32 డివిజన్లలో సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. దోమల మందు కొట్టడానికి కూడా అధికారులు ప్రయత్నం చేయడం లేదని, చాలీ చాలని తాగునీటితో ఇబ్బంది పడుతున్నామని, ఈ సమస్యలను పరిష్కరించాల్సిన మేయర్, స్థానిక కార్పొరేటర్ ఈ ప్రాంతంలో పర్యటించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా 31, 32 డివిజన్‌ల్లో మూడు, నాలుగు సంవత్సరాల క్రితం పైప్‌లైన్ కోసం రోడ్డు తవ్వి, పైప్‌లైన్లను వేశారు. కానీ రోడ్డు వేయడం మరిచారు. అదేవిధంగా 32వ డివిజన్‌లో డ్రైనేజీ కోసం 20 ఫీట్ల లోతు, 40 ఫీట్ల వెడల్పులో రోడ్డును తవ్వి నాలుగు మాసాలు అవుతోంది. కానీ పనులు పూర్తి చేయలేదు. దీనివల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.


మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న రామచంద్ర నాయక్, స్థానికులు

బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఓల్డుబోయినపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సేవలు ప్రజలకు ఎంతో దోహద పడుతున్నాయని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్ అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌కు చెందిన బ్రహ్మకుమారీ సంస్థ వారి 2025 క్యాలెండర్‌ను కార్పొరేటర్ గురువారం తన నివాసంలో ఆవిష్కరించి బ్రహ్మకుమారీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ట్యూషన్ ఫీజు చెల్లింపునకు ఆఖరు తేదీ ఈ నెల 25

హైదరాబాద్ సిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదివే విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు జనవరి 25 వరకు సమయం కేటాయించామని విద్యార్థి సేవల విభాగాధిపతి డాక్టర్ వై.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అడ్మిషన్లు పొంది, సకాలంలో ఫీజు చెల్లించలేనివారు జనవరి 25వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. వివరాలకు అధ్యయన కేంద్రంలో లేదా.. వర్సిటీ హెల్ప్‌లైన్ నంబర్లు 040- 23680222/333 /444/555 పై సంప్రదించాలని కోరారు. వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.


ప్రమాదకరంగా ఉన్న చింతల్ ఫాంతూష్ మూల మలుపు

ప్రమాదకరంగా మూల మలుపు

కుత్బుల్లాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ ఫాంతూష్ వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారింది. శ్రీనివాస్‌నగర్, పద్మానగర్, కాకతీయనగర్, వాజ్‌పాయినగర్, బాపునగర్ తదితర ప్రాంతాలకు చెందిన వాహనదారులు ఫాంతూష్ నుంచి బాలానగర్ వైపు మూలమలుపు తీసుకుని వెళ్తారు.

అయితే ఈ మలుపు వద్ద సైడ్ బర్మ్‌లు సరిగా వేయకపోవడంతో గుంతగా మారింది. బీటీ రోడ్డు అంచు అరఫీట్ ఎత్తు వరకు ఉండడంతో ఎడమవైపు తిరిగే వాహనదారులు అదుపు తప్పి వాహనదారులు కింద పడిపోతున్నారని, సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పెయింటర్ అదృశ్యం


రామచందర్

జీడిమెట్ల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఇంటినుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. జగద్గిరిగుట్ట రింగ్‌బస్తీకి చెందిన దామెర రామచందర్(65) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు.

ఈ నెల 15 మధ్యాహ్నం 2గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


దేవాలయ పూజారికి మోదుగ ఆకుతో చేసిన ఇస్తరను అందిస్తున్న రవీందర్

ప్లాస్టిక్ ఇస్తరాకులను నిషేధించాలి

షాపూర్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ దేవస్థానం వద్ద ప్లాస్టిక్ ఇస్తర్లు నివారించాలని, గుడికి వచ్చే భక్తులకు వ్యాపారులు ప్లాస్టిక్ ఇస్తరాకులు ఇస్తున్నారని దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డికి పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త రవీందర్ ముదిరాజ్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు మోదుగ, అరటి ఇస్తరాకులను సరఫరా చేయాలని, లేదంటే స్టీల్ ప్లేట్‌లను ఇచ్చేవిధంగా ఏర్పాటుచేయాలన్నారు. పక్కనే ఉన్న డ్యాం వద్ద ఈత రానివారు నీటిలో దిగకుండా బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై ఈఓ స్పందిస్తూ స్థానిక నాయకులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉండే నాయకులతో పాటు రవియాదవ్, రాములు ముదిరాజ్, యోగేష్, శంకర్‌లు పాల్గొన్నారు.

స్క్రాప్ దుకాణంలో చోరీ.. ముఠా అరెస్ట్

● పరారీలో ఒకరు ● నిందితుల్లో ఇద్దరు పాతనేరస్తులు.. నలుగురూ పాతబస్తీకి చెందిన వారే

● రూ.18.64లక్షల విలువ చేసే సొత్తు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం

జీడిమెట్ల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంటితాళాలు పగలగొట్టి రాత్రివేళ దొంగతనాలకు పాల్పడుతున్న కరుడుకట్టిన ఐదుగురు సభ్యుల ముఠాను బాలానగర్ సీసీఎస్, జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. వీరి నుంచి 18.64లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ వివరాలను వెల్లడించారు. షాపూర్‌నగర్‌కు చెందిన గోపిరెడ్డి బాలకృష్ణ(38) రామిరెడ్డినగర్‌లో మూడు సంవత్సరాలుగా స్క్రాప్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈనెల 9వతేదీ రాత్రి 8గంటలకు స్క్రాప్ దుకాణానికి తాళం వేసి ఇంటికెళ్లాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా దుకాణం గేటు తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా రెండు టన్నుల కాపర్ వైర్, అశోక్ లేల్యాండ్ ట్రాలీ కన్పించలేదు. దీంతో బాధితుడు బాలకృష్ణ ఈ నెల 11వ తేదీన జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసునమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు, బాలానగర్ సీసీఎస్ పోలీసుల సాయంతో సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈనెల 16న గాజులరామారం చౌరస్తాలో కాపర్‌వైర్‌ను అమ్మటానికి యత్నిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో బహదూర్‌పురా కాలాపత్తర్‌కు చెందిన పాతనేరస్తుడు ఆటోడ్రైవర్ సయ్యద్‌ఫిరోజ్(31), అదే ప్రాంతానికి చెందిన మరో పాతనేరస్తుడు మహ్మద్ ఆలం(26), జూపార్కు ప్రాంతానికి చెందిన అస్లాంఖాన్(42), రాజేంద్రనగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్‌గఫూర్(46) ఉన్నారు. మరో నిందితుడు సోహెల్ పరారీలో ఉన్నాడు. వీరిని విచారించగా ఈనెల 9వతేదీ రాత్రి దుకాణం షటర్ తాళం పగలగొట్టి రెండు టన్నుల కాపర్ వైర్‌ను అక్కడే ఉన్న ట్రాలీలో వేసుకుని వెళ్లారు. మూసాపేట్ ప్రాంతానికి వెళ్లిన తర్వాత ఆ మెటీరియల్‌ను తమతో పాటు తెచ్చుకున్న ట్రాలీలోకి మార్చి దొంగిలించిన ట్రాలీని అక్కడే వదిలేసి వెళ్లినట్టు అంగీకరించారు. వారి నుంచి టన్ను కాపర్‌ను జావెద్ అనే వ్యక్తికి అమ్మగా వచ్చిన నగదు 7.64లక్షలను, రూ.7లక్షల విలువ చేసే ఒకటన్ను కాపర్‌వైర్, 3సెల్‌ఫోన్‌లు, రూ.4లక్షల విలువచేసే రెండు ట్రాలీ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును దర్యాప్తు చేసి దొంగలను పట్టుకోవడంలో సహకరించిన రాజశేఖర్, ఆంజనేయులు, పి.సాయిఫణిధర్‌కు రివార్డులు అందించారు. అదేవిధంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్య, డీఎస్ఐ శ్యాంబాబు, సీసీఎస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ జి.హన్మంతరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, ఎస్ఐ శశాంక్‌రెడ్డి పాల్గొన్నారు.


వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

ఊరెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

● 21 తులాల బంగారం, రూ.5వేలు అపహరణ

పేట్‌బషీరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఊరుకు వెళ్లి వచ్చే సరికి ఇంట్లో ఉన్న బంగారం, నగదును దొంగలు దోచుకెళ్లారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బౌద్ధనగర్ పక్కనే ఉన్న విజయ హోమ్స్‌లో 10 నంబరు విల్లాలో ఉంటున్న శ్యామల ఉదయ్‌సాయి ప్రసన్న సంక్రాంతికి ఈ నెల 12వ తేదీన ఖమ్మం వెళ్లింది. తిరిగి 15వ తేదీ సాయంత్రానికి బౌద్ధనగర్‌కు వచ్చింది.

ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా తాళాలు పగలుకొట్టి, వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో ఉంచిన 13 తులాల మ్యాంగో హారం, అయిదు గాజులు, నల్లపూసల గొలుసు, చెవి రింగులు మొత్తం కలిపి 21 తులాల బంగారాన్ని, రూ.5 వేలు నగదును దొంగలు దోచుకెళ్లారు. గురువారం ఇంటి యజమాని ఉదయ్ సాయిప్రసన్న పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించి, ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు. విల్లా వెనుక భాగంలో ఉన్న ఖాళీస్థలం నుంచి ప్రహరీ దూకిన దొంగలు విల్లాకు ఉన్న గ్రిల్స్‌ను తొలగించి, ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. గదిలో ఉన్న వెండి వస్తువులను దొంగలు వదిలి వేసి వెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు

అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్

గచ్చిబౌలి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): అర్హులకే ఇళ్ల పట్టాలు ఇచ్చేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెస్ట్‌జోన్ పరిధిలోని చందానగర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఈనెల 20వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కార్యాలయంలో నాలుగు సర్కిళ్ల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఉవ్వాలనే సంకల్పంతో ఉందని, అర్హులందరికీ పట్టాలు ఇస్తామని, ఇప్పటికే సర్వే పూర్తికావస్తున్న దృష్ట్యా మిగిలిన సర్వేను 20వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం

కుల గణన సర్వే ఆధారంగా..

ఇందిరమ్మ ఇళ్ల సర్వేతో పాటు రేషన్‌కార్డులు లేని వారిని గుర్తించి వారికి రేషన్ కార్డులు ఇచ్చేలా జాబితాను రూపొందించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి రేషన్‌కార్డులు అందిస్తామని, దరఖాస్తు చేసుకున్నవారిని పరిశీలించి అర్హులను గుర్తించాలని ఆదేశించారు. కుల గణన సర్వే ఆధారంగానే రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ జరుగుతుందని, ఈఅవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ భరోసా, రేషన్‌కార్డుల వంటి పథకాలను అన్ని సర్కిళ్లలో జరుగుతున్న సర్వేలను క్షేత్రస్థాయిలో నిస్పక్షపాతంగా సర్వేను పూర్తిచేసి జాబితా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 20వ తేదీలోపు ఇంటి దరఖాస్తు దారుడికి ఇంటికి వెళ్లి సర్వేచేయాలని, ఒకసారి వెళ్తే వారు లేకపోతే పలుసార్లు వెళ్లి సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. సొంత ఇల్లు, కారు ఉన్న వారి దరఖాస్తులను జాబితా నుంచి తొలగించాలన్నారు. నిజమైన అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అన్ని సర్కిళ్ల ఉపకమిషనర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో సర్కిళ్ల వారిగా మొత్తం 25,880 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 14,359 దరఖాస్తులను పరిశీలించారు. చందానగర్‌లో 24,281 దరఖాస్తులు రాగా 13,587 దరఖాస్తుల సర్వే పూర్తి చేశారు. పటాన్‌చెరు సర్కిల్ పరిధిలో 20,711 దరఖాస్తులు రాగా, 13,697దరఖాస్తుల సర్వే పూర్తిచేశారు.

యూసఫ్‌గూడ సర్కిల్‌లో 29,930 దరఖాస్తు రాగా 16,616దరఖాస్తుల సర్వేను పూర్తిచేసినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు జోన్ పరిధిలో మొత్తం ఇళ్ల కోసం 1,10,802 దరఖాస్తులు రాగా మొత్తం 58,259 దరఖాస్తుల సర్వే పూర్తిచేయడం జరిగిందని అధికారులు తెలిపారు. కాగా రాబోయే మూడు రోజుల్లో 50,718 దరఖాస్తు దారుల సర్వే చేయాల్సి ఉంది. ఈ సర్వేను మూడు రోజుల్లో పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు 20వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులు

యూసఫ్‌గూడలో 2861, శేరిలింగంపల్లిలో 1575, చందానగర్ 2236, పటాన్‌చెరు 1845 దరఖాస్తులు మొత్తం 8520 మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వివరించారు. వీటిలో 60శాతం సర్వే పూర్తయిందని మీగత 40శాతం దరఖాస్తులను పరిశీలించాల్సి ఉందన్నారు. సంక్రాంతి పండుగ నేపధ్యంలో చాలామంది వారివారి స్వస్థలాలకు వెళ్లడంతో ఆటంకం ఏర్పడిందని, అయినపట్టికీ ప్రతి దరఖాస్తు దారుడికి పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదిస్తున్నామని అధికారులు తెలిపారు.

28 నుంచి కొత్త రేషన్ కార్డులు!



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా వంటి పథకాలు అమలుకూ ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తారని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. పేదవారి కన్నకల ఇందిరమ్మ ఇల్లు అని పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్నిరకాల నిర్ణయాలు తీసుకుంటుందని, పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, ప్రజలకు ఇబ్బందులు పడకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందని, దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న వినతులను పరిష్కరించేందుకు విధి విధానాలను ఖరారు చేసిందన్నారు. కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈనెల 28 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేస్తామని, ఇందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం కసర్తు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



ఎండిపోయిన మొక్కలు, పచ్చికబయళ్లకు నీరు పోస్తున్న సిబ్బంది

ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు

గచ్చిబౌలి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్, సర్కిల్ కార్యాలయంలో నీరు లేక పచ్చదనం కనుమరుగు అని ఆంధ్రజ్యోతిలో గురువారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి మొక్కలకు పోశారు. ఈ విధంగానే నీరు పోయాలని అధికారులు సిబ్బందిని ఆదేశించారు.

చెత్త నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి

శేరిలింగంపల్లి జనవరి 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధిలో చెత్త నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలని వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ ఉపరేందర్‌రెడ్డి పారిశుధ్య అధికారులను ఆదేశించారు. గురువారం జోనల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో అన్ని సర్కిళ్లకు చెందిన ప్రజారోగ్య అధికారులు (ఉఎంహెచ్‌ఓ)తో ఆయన సమావేశం నిర్వహించారు. సర్కిళ్ల పరిధిలో చెత్త నిర్మూలనపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్పొరేటర్ల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, వారికి అందుబాటులో ఉండి, వారి సలహాలు, సూచనలు తీసుకుని స్పందించాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే అన్ని సర్కిళ్ల అంతర్గత రహదారులను శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.

ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు గైర్హజరు కాకుండా చూసుకోవాలన్నారు. కార్మికుల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ రోజురోజుకు కొత్తకాలనీలు వెలుస్తుండటంతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని అన్నారు. కార్మికుల కొరత ఉందని సాకు చూపకుండా విధులు సక్రమంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. అన్ని సర్కిళ్ల ఏఎంహెచ్‌ఓలు పాల్గొన్నారు.

కమ్మ సేవా సంఘాల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ

మియాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కమ్మసేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర 2025 క్యాలెండర్‌ను అమీర్‌పేట కమ్మసంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ తాతమధు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర సంఘంలో ఈ మధ్య కాలంలో ఎదురైన సంఘటనలు, వాటి పరిష్కారాలపై వివరణ ఇచ్చారు. క్యాలెండర్ తీసుకురావడంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండురంగారావు కృషి ఎనలేనిదన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర సంఘం తెలంగాణలోని అన్ని సంఘాలను సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు ఏ సమస్య ఉన్న పరిష్కరించుకుంటూ ముందుకుపోతున్నామని అన్నారు.కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ నాగభూషణం, పాతూరి వెంకటరావు, తాళ్లూరి చంద్రమౌళి, పొట్లూరి పాండురంగారావు, పినపాక ప్రభాకర్, శివన్నారాయణ, శ్రీనివాస ప్రసాద్, శివాజీ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై కరపత్రాలు



రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా గురువారం కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో జానయ్య, ఎస్సై మాధవరెడ్డి ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ చౌరస్తా, నెక్సస్ మాల్ చౌరస్తాల్లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచారు. డ్రింక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు, హెల్మెట్, లైసెన్స్, సిగ్నల్ జంప్ గురించి నెక్సస్ మాల్ సిబ్బందితో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు.

\- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

నూతన అధ్యక్షుడిని కలిసిన బీజేపీ నాయకులు



నూతన అధ్యక్షుడు డాక్టర్ కిరణ్‌తో డివిజన్ బీజేపీ నాయకులు

బాలానగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ కిరణ్‌ను ఆయన నివాసంలో బాలానగర్ బీజేపీ నాయకులు గురువారం కలిశారు. శాలువాతతో సత్కరించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు రమేష్ డివిజన్ ఎస్టీ మోర్చా మహిళా అధ్యక్షురాలు రూప, నాయకులు లక్ష్మణ్, నర్సింగ్, దశరథ్, కాళిదాస్, సుజాత పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు



అన్నదానంలో పాల్గొన్న సాయి భక్తులు

బాలానగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ సాయినగర్‌లోని సాయినాగేంద్ర ఆలయంలోని సాయిబాబాకు భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అంబటి సునీల్‌కుమార్ పర్యవేక్షణలో స్వామి వారికి ఘనంగా పూజలు జరిగాయి. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు.

రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం: రూ.10లక్షల ఆస్తినష్టం

హైదర్‌నగర్,జనవరి16(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలు, హోటల్‌లో ఫర్నిచర్ దగ్ధమయ్యాయి. కూకట్‌పల్లి ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... గురువారం వేకువజామున కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీలోని కంచుకోట రెస్టారెంట్‌లో కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. హోటల్‌లో మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకుని ఫైర్ ఇంజన్‌సాయంతో మంటలు ఆర్పివేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో హోటల్ సిబ్బంది కొందరు హోటల్‌లోపల నిద్రిస్తున్నారు. అగ్నిప్రమాదం జరగగానే వారు బయటకు పరుగులు తీశారు. మంటలు సిలిండర్లకు అంటుకోకముందే ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో ఫర్నిచర్, రెండు ద్విచక్ర వాహనాలు కాలిబూడిదయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.10లక్షల మేర ఆస్తినష్టం జరిగిందని హోటల్ యజమాని తెలిపారు.



హోటల్‌లో తగలబడుతున్న ఫర్నిచర్, ద్విచక్రవాహనం

కులగణన సర్వే ఆధారంగా రేషన్‌కార్డుల జారీ

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా వంటి పథకాలు అమలుకూ ఈ నెల 16నుంచి 20వ తేదీ వరకు అధికార బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తారని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్దిదారుల ఎంపిక జరగాలని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ప్రజలకు ఇబ్బందులు పడకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందని, దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న వినతులను పరిష్కరించేందుకు విధి విధానాలను ఖరారు చేసిందన్నారు. కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ నెల 28 నుంచి కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని, ఇందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం కసర్తు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



వరదనీటి కాల్వ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

వరదనీటి కాల్వ పనుల పరిశీలన

హైదర్‌నగర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డు హోలిస్టిక్ ఆస్పత్రి వద్ద జరుగుతున్న వరదనీటి కాల్వ పనులను గురువారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని శాఖలు, ప్రజల సహకారంతో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పనులు జరుగుతుండటంతో ప్రజలు సంయమనం పాటించి ట్రాఫిక్ మళ్లింపు విషయంలో అధికారులకు సహకరించాలని ఆయన సూచించారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, వర్క్ఇన్‌స్పెక్టర్ మహదేవ్, స్థానికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జేవీకాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జేవీ కాలనీలో విద్యుత్ ఉండదన్నారు. అదేవిధంగా యూనివర్సిటీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏపీహెచ్‌బీ కాలనీ, జయభేరిలో విద్యుత్ ఉండదన్నారు.

రాజీవ్ గృహకల్ప 31, 32 డివిజన్లలో ఏకరువు పెడుతున్న సమస్యలు



మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న రామచంద్ర నాయక్, స్థానికులు

దుండిగల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప కాలనీలో అస్తవ్యస్తంగా రోడ్లు, ఎక్కడ పడితే అక్కడ చెత్త, పూర్తిస్థాయిలో అందని తాగు నీరు, వీటన్నింటికి తోడు దోమల బెడద వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు.

ఈ సమస్యలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రనాయక్‌తో పాటు కాలనీ వాసులు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలోని 31, 32 డివిజన్లలో సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. దోమల మందు కొట్టడానికి కూడా అధికారులు ప్రయత్నం చేయడం లేదని, చాలీచాలని తాగునీటితో ఇబ్బంది పడుతున్నామని, ఈ సమస్యలను పరిష్కరించాల్సిన మేయర్, స్థానిక కార్పొరేటర్ ఈ ప్రాంతంలో పర్యటించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా 31, 32 డివిజన్‌ల్లో మూడు, నాలుగు సంవత్సరాల క్రితం పైప్‌లైన్ కోసం రోడ్డు తవ్వి, పైప్‌లైన్లను వేశారు. కానీ రోడ్డు వేయడం మరిచారు. అదేవిధంగా 32వ డివిజన్‌లో డ్రైనేజీ కోసం 20 ఫీట్ల లోతు, 40 ఫీట్ల వెడల్పులో రోడ్డును తవ్వి నాలుగు మాసాలు అవుతోంది. కానీ పనులు పూర్తి చేయలేదు. దీనివల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

బ్రహ్మకుమారీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఓల్డుబోయినపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సేవలు ప్రజలకు ఎంతో దోహద పడుతున్నాయని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్ అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌కు చెందిన బ్రహ్మకుమారీ సంస్థ వారి 2025 క్యాలెండర్‌ను కార్పొరేటర్ గురువారం తన నివాసంలో ఆవిష్కరించి బ్రహ్మకుమారీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ట్యూషన్ ఫీజు చెల్లింపునకు ఆఖరు తేదీ ఈ నెల 25

హైదరాబాద్ సిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదివే విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు జనవరి 25 వరకు సమయం కేటాయించామని విద్యార్థి సేవల విభాగాధిపతి డాక్టర్ వై.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు.

ఇప్పటికే అడ్మిషన్లు పొంది, సకాలం లో ఫీజు చెల్లించలేనివారు జనవరి 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. వివరాలకు అధ్యయన కేంద్రంలో లేదా.. వర్సిటీ హెల్ప్‌లైన్ నంబర్లు 040- 23680222/333 /444/555 పై సంప్రదించాలని కోరారు. వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సొంతూర్లకు వెళ్లిన ప్రజలు తిరిగి నగర బాట పట్టారు. గురువారం గౌతమి, విశాఖ, గరీబ్‌రథ్, సింహపురి ఎక్స్‌ప్రెస్‌లతోపాటు ఇతర రైళ్లల్లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు.

\- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి)

స్ర్కాప్ దుకాణంలో చోరీ.. ముఠా అరెస్ట్

● పరారీలో ఒకరు ● నిందితుల్లో ఇద్దరు పాతనేరస్తులు.. నలుగురూ పాతబస్తీకి చెందిన వారే

● రూ.18.64లక్షల విలువ చేసే సొత్తు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

జీడిమెట్ల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో ఇంటితాళాలు పగలగొట్టి రాత్రివేళ దొంగతనాలకు పాల్పడుతున్న కరుడుకట్టిన ఐదుగురు సభ్యుల ముఠాను బాలానగర్ సీసీఎస్, జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. వీరి నుంచి 18.64లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ వివరాలను వెల్లడించారు. షాపూర్‌నగర్‌కు చెందిన గోపిరెడ్డి బాలకృష్ణా(38) రామిరెడ్డినగర్‌లో మూడు సంవత్సరాలుగా స్ర్కాప్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈనెల 9వతేదీ రాత్రి 8గంటలకు స్ర్కాప్ దుకాణానికి తాళం వేసి ఇంటికెళ్లాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా దుకాణం గేటు తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా రెండు టన్నుల కాపర్ వైర్, అశోక్ లేల్యాండ్ ట్రాలీ కన్పించలేదు. దీంతో బాధితుడు బాలకృష్ణ ఈ నెల 11వ తేదీన జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు, బాలానగర్ సీసీఎస్ పోలీసుల సాయంతో సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఈనెల 16న గాజులరామారం చౌరస్తాలో కాపర్‌వైర్‌ను అమ్మటానికి యత్నిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో బహదూర్‌పురా కాలాపత్తర్‌కు చెందిన పాతనేరస్తుడు ఆటోడ్రైవర్ సయ్యద్‌ఫిరోజ్(31), అదే ప్రాంతానికి చెఎందిన మరో పాతనేరస్తుడు మహ్మద్ ఆలం(26), జూపార్కు ప్రాంతానికి చెందిన అస్లాంఖాన్(42), రాజేందర్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్‌గఫూర్(46) ఉన్నారు. మరో నిందితుడు సోహెల్ పరారీలో ఉన్నాడు. వీరిని విచారించగా ఈనెల 9వతేదీ రాత్రి దుకాణం షటర్ తాళం పగలగొట్టి రెండు టన్నుల కాపర్ వైర్‌ను అక్కడే ఉన్న ట్రాలీలో వేసుకుని వెళ్లారు. మూసాపేట్ ప్రాంతానికి వెళ్లిన తర్వాత ఆ మెటీరియల్‌ను తమతో పాటు తెచ్చుకున్న ట్రాలీలోకి మార్చి దొంగిలించిన ట్రాలీని అక్కడే వదిలేసి వెళ్లినట్టు అంగీకరించారు. వారి నుంచి టన్ను కాపర్‌ను జావెద్ అనే వ్యక్తికి అమ్మగా వచ్చిన నగదు 7.64లక్షలను, రూ.7లక్షల విలువ చేసే ఒకటన్ను కాపర్‌వైర్, 3సెల్‌ఫోన్‌లు, రూ.4లక్షల విలువచేసే రెండు ట్రాలీ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును దర్యాప్తు చేసి దొంగలను పట్టుకోవడంలో సహకరించిన రాజశేఖర్, ఆంజనేయులు, పి.సాయిఫణిధర్‌కు రివార్డులు అందించారు. అదేవిధంగా జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్య, డీఎస్ఐ శ్యాంబాబు, సీసీఎస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ జి.హన్మంతరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, ఎస్ఐ శశాంక్‌రెడ్డి పాల్గొన్నారు.

పెయింటర్ అదృశ్యం



రామచందర్

జీడిమెట్ల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. జగద్గిరిగుట్ట రింగ్‌బస్తీకి చెందిన దామెర రామచందర్(65) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 15 మధ్యాహ్నం 2గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఊరెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

● 21 తులాల బంగారం, రూ.5వేలు అపహరణ

పేట్‌బషీరాబాద్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : ఊరుకు వెళ్లి వచ్చే సరికి ఇంట్లో ఉన్న బంగారం, నగదును దొంగలు దోచుకెళ్లారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బౌద్దనగర్ పక్కనే ఉన్న విజయ హోమ్స్‌లో 10 నంబరు విల్లాలో ఉంటున్న శ్యామల ఉదయ్‌సాయి ప్రసన్న సంక్రాంతికి ఈ నెల 12వ తేదీన ఖమ్మం వెళ్లింది. తిరిగి 15వ తేదీ సాయంత్రానికి బౌద్దనగర్‌కు వచ్చింది.

ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా తాళాలు పగలుకొట్టి, వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో ఉంచిన 13 తులాల మ్యాంగో హారం, అయిదు గాజులు, నల్లపూసల గొలుసు, చెవి రింగులు మొత్తం కలిపి 21 తులాల బంగారాన్ని, రూ.5 వేలు నగదును దొంగలు దోచుకెళ్లారు. గురువారం ఇంటి యజమాని ఉదయ్ సాయిప్రసన్న పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించి, ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్నారు. విల్లా వెనుక భాగంలో ఉన్న ఖాళీస్థలం నుంచి ప్రహరీ దూకిన దొంగలు విల్లాకు ఉన్న గ్రిల్స్‌ను తొలగించి, ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. గదిలో ఉన్న వెండి వస్తువులను దొంగలు వదిలి వేసి వెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.